5.9.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:36 విడిప్రతి రూ.2.00లు Phone: 327354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు


VIMAL ఓన్లీ విమల్
మిల్స్ షోరూం
గాంధీబొమ్మ సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు.
సూటింగ్స్ షర్టింగ్స్ శారీస్‌పై 10% డిస్కౌంట్.
ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే.

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

# ఆక్రమణల తొలగింపులో అణగారిపోయింది పేదలే!

> నడిరోడ్లోకి కట్టిన పెద్దల భవంతులు వదిలేశారు; రోడ్డువార వుండే పేదల బంకులు నిర్దాక్షిణ్యంగా తొలగించారు! ఏమిటీ అన్యాయం?

నెల్లూరులో ఆక్రమణల తొలగింపు వివాదంలో పడిపోయింది. టౌన్ ట్రాఫిక్‌ను ఇరుకు శాపం నుంచి విముక్తం చేయడానికి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తలపెట్టిన ఈ యజ్ఞం ప్రజల మన్ననలు పొందవలసింది

ప్రజలలో ఇంత సానుకూలత వ్యక్తమైనప్పుడు అధికార్లు ఎంతో ఉత్సాహంతో, వివేకంతో ఆక్రమణల శాపానికి శాశ్వతంగా స్వస్తి పలికి వుండాలి. కాని దురదృష్ట వశాత్తు అది జరగలేదు. ఆక్రమణల తొలగింపులో

రహదారిలో ఆక్రమణలన్నిటిని తొలగించాలని ఆదేశించారు. జిల్లా మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చాలా పట్టుదలగా అధికార్లను ఉదర బెట్టడంతో వారు పార, గడ్డపారలు పట్టుకొని రంగంలోకి దిగారు. మనుషులను పెట్టి తొలగించాలంటే చాలా సమయం పట్టివుండేది. జెసిబి మెషిన్లను బాడుగకు తెచ్చి వినియోగించడంతో చాలా సులభంగా స్పీడుగా జరిగిపోయింది. వెంకటేశ్వర పురం నుంచి అయ్యప్ప గుడి వరకు

కొన్నివేల ఆక్రమణలను ఆరంటే ఆరు రోజుల్లో పెరికిపారేశారు. పగలకొట్టిన గోడలు, కూలదోసిన భవనాలు, త్రవ్విపోసిన మెట్లు, క్రింద పడిపోయిన బోర్డులు, హోర్డింగులతో టౌన్ యావత్తు శిథిల నగరం వలె, యుద్ధంలో ధ్వంసమైన పట్టణం వలె కన్పిస్తున్నదిప్పుడు. అప్పటికీ మట్టి, రాళ్లను ఎప్పటి కప్పుడు ట్రాక్టర్లకెక్కించి తోలేశారు. లేకుంటే ఇంకా బీభత్సంగా వుండేదా దృశ్యం.

ఆక్రమణల తొలగింపుకు

ఏర్పడిన కమిటీ పెద్దలు - జాయింట్ కలెక్టర్ నాగేశ్వరరావు, ఆర్‌డిఓ ఆరోగ్యం ఎంత నిఖార్సుగా వ్యవహరించడానికి ప్రయత్నించినా క్రింది వుద్యోగుల కారణంగా అక్రమాలు జరిగిపోయాయి. రాజకీయవత్తిడి పెద్దగా లేనట్లే లెక్క. ఏ మాత్రం పేరు బయటపడినా

కొరవ 7 పేజీలో



నెల్లూరు టౌన్‌లో ఆక్రమణల తొలగింపును పర్యవేక్షిస్తున్న ఎస్‌పి ఈశ్వరరెడ్డి, ఆర్‌డిఓ ఆరోగ్యం, ఇతర అధికారులు.

పోయి - ఆరోపణలు, అనుమానాలు అపనిందల న్యూసెన్స్‌ను కొనితెచ్చుకున్నది.

ఆక్రమణలు తొలగించాల్సిందే; అందుకెవరూ

చాలా అక్రమాలకు తలపడ్డారు వారు. అవి దురుద్దేశ్య పూరితంగా చేసినవా లేక తెలియక జరిగిన తప్పులా అన్నది మనం చెప్పలేము కాని - ఆక్రమణల అక్రమాల సవరణ మాత్రం సక్రమంగా

> కొన్ని భవనాలను తాకకుండా వదిలేయడం పొరపాటువల్ల జరిగిందా, లేక ప్రలోభాలకు పాల్పడి అధికార్లు అక్రమాలు చేశారా? కలెక్టర్ మరొకసారి నిష్పాక్షికంగా సర్వే జరిపిస్తే కాని నిజం బయటకు రాదు.

అభ్యంతరం చెప్పరు. పైగా హర్షిస్తారు; మొదటి రెండు రోజులూ జరిగింది కూడా అదే. ఇళ్లు, అంగళ్లు కూలదోస్తున్నా, జెసిబి మెషిన్ చుట్టూ వేలాది మంది జనం గుంపులు గుంపులుగా చేరి చూశారు తప్ప - అధికారులు చేస్తున్నది తప్పని పల్లెత్తు మాట అనలేదు. సాఫీగా, స్మూత్‌గా జరిగిపోయింది తొలగింపు కార్యక్రమం. జనం నుంచి స్పందన లేనందువల్లనే ఆక్రమణ దారులూ కుయ్‌కయ్ మనలేక పోయారు. ఒక్కటంటే ఒక్కదెబ్బ కూడా పోలీసులతో పనిపడలేదు. వారూ జనం మధ్యలో నిలబడి తమాషా చూస్తూ నిలబడి పోయారు.

జరగలేదనడం నిజం.

***

శనివారం (30తేది) ఉదయం వెంకటేశ్వర పురంలో మొదలైంది ఈ మహా యజ్ఞం. దాదాపు ఇరవైయేళ్ల నుంచి అడిగేవారు లేక, అడ్డం చెప్పేవారూ లేక యధేచ్ఛగా రోడ్డు మార్జిన్లను ఆక్రమించుకొని ఇళ్లు, అంగళ్లు, హోటళ్లు, బంకులు కట్టుకొన్న వారికి ఈ తొలగింపు నిర్ణయం అశనిపాతమే అయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీక్షను విధాన నిర్ణయంగా ప్రకటించాడు. రాష్ట్రంలో కొన్నివేల కిలోమీటర్ల జాతీయ

# ప్రజలెంత ఛీకొట్టినా కమ్యూనిస్టులకు బుద్ధిరాదా?

డికె కాలేజి నుంచి, బట్వాడి పాళెం మీదుగా నెల్లూరు చెరువు బైపాస్ రోడ్డుకు వెళ్లే దారిలో, వాటర్ ట్యాంకుల ప్రక్కగా వుండే నీలగిరి సంఘం మరొకసారి సిపిఎం దురాక్రమణలకు గురైంది. వాటర్ వర్క్సు అనుకొని పిడబ్ల్యుడికి చెందిన సువిశాల స్థలం వుంది. దాని కెదురుగా సిపిఎం మాజీ నేత శ్రీ తుమ్మలాటి రమణయ్య ఒక ప్రైవేటు స్కూలు నడుపు తున్నాడు. ఆ స్కూలు విస్తరణకు ఈ స్థలంలో భవనాలు కట్టుకోవలన్నది ఆయన సంకల్పం. ఐదారేళ్ల క్రితం ఒకసారి, అప్పటి కలెక్టర్ శ్రీ కె. రాజుతో తనకుండే పరిచయాన్ని అడ్డం పెట్టుకొని, రాత్రికి రాత్రి ఆ స్థలంలో వుండిన ప్రభుత్వ పైపులు, గిపులు తరలించి స్థలం ఆక్రమించేశా రాయన. కానీ జమీన్‌రైతు అప్పట్లో దాన్ని పెద్ద వార్తగా ప్రచురించడంతో, జక్కా వెంకయ్య గారు జోక్యం చేసుకొని, ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వ స్వాధీనం చేయించారు. పైపెచ్చు, రూరల్ మండలా ధ్యక్షుడుగా వుండినప్పటికీ రమణయ్యను సిపిఎం నుంచి బహిష్కరించారు. అది పాత కథ.

దాన్నే తిరిగి ఇప్పుడు పునరావృతం చేస్తున్నారు కమ్యూనిస్టు నేతలు.

సిఐటియు అధ్వర్యంలో కొందరు రౌడీలు గుంపుగా వెళ్లి అక్కడే ఒకే రోజు ఆరు గుడిశెలు వేశారు. ఒక పథకం ప్రకారం జరిగింది దుర్మార్గం. రమణయ్య వ్యక్తిగతంగా స్కూలు కట్టడం ప్రారంభిస్తే విమర్శలు వస్తాయి కాబట్టి, ముందుగా గుడిశెలు వేయించి,

ఆ తర్వాత సైగ్గా అవి తీసేసి స్కూలు భవనం కట్టాలన్నది పథకం. సిఐటియు నేత నారు కృష్ణయ్య ఈ పథకం రచించాడట. ఆయన దౌర్జన్యానికి ఎదురు నిలవగల వాలెవరున్నారు? వారు వచ్చి గుడిశెలు వేస్తున్నా చుట్టు ప్రక్కల జనం చూస్తూ వుండి పోవడం తప్ప, అడ్డగించ లేకపోయారు. అయితే స్థానిక కౌన్సిలర్ ఆసియా బేగం ఈ విషయాన్ని మునిసిపాలిటి దృష్టికి తీసుక వెళ్లారు. ఛైర్మన్ ఆనం వివేకానంద రెడి

ఆ స్థలం చూచి వచ్చారు. దానిలో మరుగుదొడ్లు నిర్మిస్తే తమకు వుపయోగంగా వుంటుందని అక్కడి మహిళలు కోరారట.

ఏమిటి అన్యాయం? ఎందుకా దౌర్జన్యం? ఒకసారి దురాక్రమణకు ప్రయత్నించి, భ్రష్టుపట్టి, పార్టీ నుంచి బహిష్కరణకు గురైన తర్వాత కూడా తిరిగి అదే ప్రయత్నం చేయడం;

కొరవ 7 పేజీలో



వినాయక చవితి వచ్చిందంటే వూరంతా సందడే; కాపువీధిలో కళ్లుచెదిరే విద్యుదలంకరణ దృశ్యం!

